

తెలుగు దినపత్రిక

https://aksharagalam.com

# అక్షరగళం

ప్రతి అక్షరం ప్రజల కోసం

హైదరాబాద్
రంగారెడ్డి - మేడ్చల్

శుక్రవారం, ఫిబ్రవరి 13, 2026 | పేజీలు: 3


## గల్ఫ్ ఎయిర్ లైన్స్ వెళ్లే విమానంలో బాంబు.. శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బెదిరింపు




హైదరాబాద్ : శంషాబాద్ విమానాశ్రయానికి మరోసారి బాంబు బెదిరింపు వచ్చింది. గల్ఫ్ ఎయిర్ లైన్స్ వెళ్లే విమానంలో బాంబు ఉందంటూ బెదిరింపు మెయిల్ వచ్చింది. దీంతో అప్రమత్తమైన శంషాబాద్ ఎయిర్‌పోర్టు సిబ్బంది విమానాశ్రయంలోని అన్ని ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. ఎలాంటి బాంబు లేదని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.మేడారం హుండీల లెక్కింపు...

# హైడ్రా మెగా ఆపరేషన్

**రూ. 2200 కోట్ల భూమి విముక్తి!**

- మాదాపూర్ నడిబొడ్డున కబ్జాదారుల గుండెల్లో రైళ్లు
- హైటెక్స్ పరిసరాల్లో 11 ఎకరాల విలువైన భూమిని స్వాధీనం చేసుకున్న సర్కార్
- మొండికుంట చెరువు శిఖం భూముల్లో అక్రమ కట్టడాల నేలమట్టం.
- తాత్కాలిక షెడ్లు, వాణిజ్య సముదాయాలపై విరుచుకుపడ్డ బుల్డోజర్లు.
- ఉపగ్రహ ఛాయాచిత్రాలఆధారంగా ఆక్రమణల గుర్తింపు.. పక్కాగా స్కెచ్





హైదరాబాద్ : భాగ్యనగరంలోని జలాశయాల పరిరక్షణే లక్ష్యంగా దూసుకు పోతున్న హైడ్రా, తాజాగా ఐటీ కారిడార్‌లో మరో భారీ స్థాయి ఆపరేషన్‌ను విజయ వంతం చేసింది. మాదాపూర్ హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్ సమీపంలో అత్యంత ఖరీదైన ప్రాంతంలో జరిగిన భూ ఆక్రమ ణలపై ఉక్కుపాదం మోపింది. సుమారు 11 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ప్రభుత్వ మరియు చెరువు భూములను స్వాధీనం చేసుకున్న అధికారులు, అక్కడ వెలిసిన అక్రమ నిర్మాణాలను తుత్తునియలు చేశారు. ఈ స్థలం బహిరంగ మార్కెట్ విలువ సుమారు రూ. 2,200 కోట్ల పైచిలుకు ఉంటుందని అధికార యంత్రాంగం అంచనా వేస్తోంది. గురువారం వేకువజాము నుంచే భారీ యంత్రాలతో రంగంలోకి దిగిన హైడ్రా సిబ్బంది, ఆక్రమణదారుల కబంధ హస్తాల నుంచి ఈ భారీ ఆస్తిని విడిపించారు. మొండికుంట చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలోని సర్వే నంబర్ 53 మరియు 55లో గల ప్రభుత్వ స్థలాలను కొంతకాలంగా కొందరు కబ్జాదారులు అక్రమంగా అనుభవిస్తున్నారు. అక్కడ వందలాది మెకానిక్ షెడ్లు, ఇనుము, ఉక్కు వ్యాపారాలకు సంబంధించిన 30కి పైగా పక్కా దుకాణాలను నిర్మించి, నెలకు లక్షలాది రూపాయల అద్దెలను వసూలు చేస్తున్నట్లు అధికారుల విచారణలో వెల్లడైంది.

# అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలి

**::: ఆకుల సతీష్ టీమ్ సభ్యులు**



అక్షర గళం, కుత్బుల్లాపూర్ : ప్రభుత్వ భూములపై జరుగుతున్న అన్ని అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించి ఆక్రమణదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆకుల సతీష్ టీమ్ సభ్యులు గురువారం జగద్గిరిగుట్ట ప్రాంతంలోని సర్వే నెంబర్ 348/1 లో ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించి డబ్బాలు ఏర్పాటు చేయడం, సంఘాల పేరుతో ఆక్రమణలు చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న విషయంపై ఎమ్మార్వో ని కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమించుకుని కొంతమంది ప్రవేటు వ్యక్తులు చందాలు వసూలు చేస్తూ నిర్మాణాలు చేపడుతున్నారని మా దృష్టికి వచ్చింది. ఈ నేపథ్యంలో సంబంధిత అధికార యంత్రాంగం తక్షణమే స్పందించాలన్నారు. ప్రభుత్వ ఆస్తులను రక్షించే చర్యలు చేపట్టాలన్నారు. ఈ ప్రభుత్వ భూముల ఆక్రమణలపై ఫిర్యాదు చేసినస్థానికులపై అధికార-ప్రతిపక్ష నాయకులు కబ్జాదారులతో కుమ్మక్కై దాడులకు ప్రయత్నిస్తే, అలాంటి వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సామాన్య ప్రజల జోలికి వస్తే ఖబర్దార్ అని హెచ్చరించారు. బాధితులు ప్రభుత్వ భూములను రక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత. ప్రజా ఆస్తుల పరిరక్షణలో ఎవరైనా అడ్డంకులు సృష్టిస్తే సహించబోమని ఆకుల సతీష్ రు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జయశంకర్,మధు, పాండు, అరుణ్ రావు పాల్గొన్నారు.



2

## మియాపూర్‌లో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం

**నియమాలను స్వచ్ఛందంగా పాటించే పౌరులను ప్రోత్సహించాలి**

**మియాపూర్ ట్రాఫిక్ ఏసీపీ ఎం. ఆదిమూర్తి**

# ఘనంగా సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ 24వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు










అక్షర గళం, సైబరాబాద్ : సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ 24వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. బాచుపల్లి పోలీస్ స్టేషన్‌లో పాఠశాల విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేయగా, రాయదుర్గం పోలీసులు మణికొండ ప్రభుత్వ పాఠశాలలోని 500 మంది విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు. జీడిమెట్ల, మేడ్చల్ పరిధిలో పోలీసులు ఆసుపత్రులు, ఆశ్రమాలను సందర్శించి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అలాగే ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ నిబంధనలపై పలు అవగాహన కార్యక్రమాలు చేశారు. పోలీసింగ్‌తో పాటు సామాజిక బాధ్యతను చాటుతూ మియాపూర్ ,రామచంద్రాపురం ట్రాఫిక్ పోలీసులు వినూత్న కార్యక్రమాలు చేపట్టారు. రోడ్డు నిబంధనలు పాటిస్తూ హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించిన వాహనదారులకు, యూనిఫాంలో ఉన్న ఆటో డ్రైవర్లకు గులాబీ పువ్వులు, చాక్లెట్లు ఇచ్చి అభినందించారు. బాధ్యతాయుతమైన డ్రైవింగ్‌ను ప్రోత్సహించేందుకు ఈ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఇలా కమిషనరేట్ వ్యాప్తంగా రక్తదాన శిబిరాలు, మొక్కలు నాటడం , కమ్యూనిటీ సర్వీస్ కార్యక్రమాలతో 24వ ఆవిర్భావ దినోత్సవం ప్రజల మధ్య ఒక పండుగలా జరుపుకున్నారు.





# మియాపూర్‌లో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం

## నియమాలను స్వచ్ఛందంగా పాటించే పౌరులను ప్రోత్సహించాలి

## మియాపూర్ ట్రాఫిక్ ఏసీపీ ఎం. ఆదిమూర్తి

అక్షర గళం, మియాపూర్ : నియమాలను స్వచ్ఛందంగా పాటించే పౌరులను ప్రోత్సహించడం ద్వారా సురక్షిత రవాణా సంస్కృతిని పెంపొందించడం లక్ష్యమని మియాపూర్ ట్రాఫిక్ ఏసీపీ ఎం. ఆదిమూర్తి పేర్కొన్నారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ 24వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మియాపూర్ ట్రాఫిక్ విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక రహదారి భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు మియాపూర్ ట్రాఫిక్ ఏసీపీ ఎం. ఆదిమూర్తి తెలిపారు. అనంతరం మియాపూర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఆర్. విద్యాసాగర్ రెడ్డి, ఎస్ఐ గాల్వ రాములు, ఏఎస్ఐ మల్లయ్య, సిబ్బంది ఆర్సీ పురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బీహెచ్ఈఎల్ పైఓవర్ వద్ద కార్యక్రమాన్ని నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తున్న వాహనదారులను గుర్తించి ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా హెల్మెట్‌లు ధరించిన ద్విచక్ర వాహనదారులు, సరైన నంబర్ ప్లేట్లు, రియర్ వ్యూ మిర్రర్లు కలిగిన వాహనాలు, సీటుబెల్టులు వాడుతున్న వారిని పోలీసులు ఆపి అభినందించారు. అలాగే సరైన యూనిఫాంలో ఉన్న ఆటో డ్రైవర్లను కూడా ప్రశంసించారు.ట్రాఫిక్ నియమాలను బాధ్యతాయుతంగా పాటిస్తున్న వాహనదారులకు గులాబీ పువ్వులు అందజేసి ఏసీపీ అభినందనలు తెలిపారు. రహదారి భద్రతపై అవగాహన పెంపొందిం చాలన్నారు. మియాపూర్ ట్రాఫిక్ సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

## సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

యాచారం, అక్షరగళం :- ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మేడిపల్లి నక్కర్త సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్ అన్నారు. గురువారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద లైఫ్ స్టార్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని మేనేజింగ్ డైరెక్టర్ పోలేపల్లి వినోద్ తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... ప్రజల ఆరోగ్య సమస్యలు తెలుసుకోవడానికి లైఫ్ స్టార్ వైద్యులు ఉచిత పరీక్షలు నిర్వహించి మందులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దెంది మధుకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ బోడ కృష్ణ, మాజీ ఎంపీటీసీ మోటే శ్రీశైలం, కందుకూరి బాలరాజ్, బెత జంగయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.





## గ్రామాల అభివృద్ధి కృషి చేయాలి

యాచారం, అక్షరగళం :- నూతనంగా ఎన్నికైన సర్పంచులు అన్ని శాఖల అధికారులతో కలసి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని యాచారం ఎంపీడీఓ రాధరాణి అన్నారు. గురువారం నూతనంగా ఎన్నికైన సర్పంచులు, అధికారులతో పరిచయ సమావేశాన్ని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులను ఎంపీడీఓ శాలువా కప్పి సన్మానించారు. సర్పంచుల విధులను వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో సీఐ నందిశ్వర్ రెడ్డి, ఎంపీవో శ్రీలత, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులున్నారు.

# మోడీ ప్రభుత్వం పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తుంది

### ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలభిందెల శ్రీనివాస్

అక్షర గళం, కుత్బుల్లాపూర్ : కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక మోడీ ప్రభుత్వం పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తున్నారని ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలభిందెల శ్రీనివాస్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చెయ్యాలని దేశవ్యాప్తంగా జాతీయ కార్మికులు సంఘాల పిలుపు మేరకు నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని అలీఫ్, బాచుపల్లి పరిశ్రమిక వాడల్లో పరిశ్రమల యాజమాన్యాలు స్వచ్ఛందంగా బంద్ ఇవ్వడం వల్ల కార్మికులు సమ్మె లో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు ఆశి. యాదయ్య నాయకత్వం వహించగా ఆయన హాజరై మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని అందులో భాగంగానే నూతన లేబర్ కోడ్లను తీసుకొని వచ్చి 100 సంవత్సరాల క్రితం సాధించుకున్నటువంటి ఎనిమిది గంటల పని దినం ఉద్యోగ భద్రత యూనియన్ల ఏర్పాటు జీతభత్యాల కొరకు సంప్రదింపులు లాంటి అనేక చట్టాలను నిర్వీర్యం చేసి కంపెనీ యాజమాన్యాలకు అధికారమిచ్చి కార్మికులకు తీవ్రమైన అన్యాయానికి గురై చేస్తున్నారన్నారు. , కార్పొరేట్ పెట్టుబడిదారులకు లక్షల వారికి




ఊడిగం చేస్తున్నారని విమర్శించారు. ఈ సమ్మెలో దేశవ్యాప్తంగా 30 కోట్ల మంది అసంఘటిత కార్మికులు పాల్గొంటున్నారని ఇది మోడీ ప్రభుత్వానికి హెచ్చరిక లాంటిదని వెంటనే నాలుగు లేబర్ కొడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు అలీఫ్, బాచుపల్లిలోని పారిశ్రామిక ప్రాంతాలకు తిరిగి కార్మికులను బందులో పాల్గొనేలా చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నిజాంపేట్ సర్కిల్ కార్యదర్శి పొన్నకంటి దస్తగిరి, ఏఐటీయూసీ నాయకులు శివ రెడ్డి,బాబురావు, నర్సమ్మ, భాగ్యమ్మ, పుష్పమ్మ, బ్రహ్మానందం,కృష్ణ తో పాటు వందలాదిమంది కార్మికులు పాల్గొన్నారు

# సైబరాబాద్‌లో ఘనంగా సైబరాబాద్ 24వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

అక్షర గళం, సైబరాబాద్ : సైబరాబాద్ లో నిర్మించిన ప్రతీ కట్టడంలో, జరిగిన ప్రతి అభివృద్ధి పనుల్లో సైబరాబాద్ పోలీసుల సేవలు చిరస్థాయిగా, అజరామరంగా నిలిచిపోయాయని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ అన్నారు. సైబరాబాద్ 24వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా గురువారం ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీస్ అధికారులకు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. సైబరాబాద్ మెట్రోపాలిటన్ చట్టం ప్రకారం 2003లో స్థాపించిన సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్, వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణ ప్రాంతానికి సేవలందిస్తున్న ప్రముఖ అర్బన్ పోలీసింగ్ వ్యవస్థగా నిలిచిందని గుర్తుచేశారు. నాటి తొలి సైబరాబాద్ పోలీస్ కమిషనర్‌గా ఎం. మహేందర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారని, ఈ 23 ఏళ్ల ప్రస్థానంలో ప్రాంత అభివృద్ధిలో పోలీసుల కష్టం, స్వేదం, త్యాగం కీలక పాత్ర పోషించాయన్నారు. , జాతీయ పతాకం సాక్షిగా ప్రజాసేవకు మరింత అంకితభావంతో పనిచేయాలని సంకల్పం వ్యక్తం చేశారు. సాంకేతికతను వినియోగిస్తూ ఆధునిక పోలీసింగ్‌లో సైబరాబాద్ కమిషనరేట్ దేశ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిందని సీపీ తెలిపారు. పునర్విభజనల నేపథ్యంలో, జనాభా, విస్తీర్ణం ఆధారంగా 'కోర్ అర్బన్ రీజన్'ని మూడు జోన్లుగా విభజించడం జరుగిందని, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌తో సమన్వయం పెంచుతూ పోలీస్ స్టేషన్లు, డివిజన్లను మున్సిపల్ వార్డులు, సర్కిళ్లకు అనుసంధానం చేస్తున్నట్లు చెప్పారు. సైబరాబాద్ పోలీసులు టెక్నాలజీ ఆధారిత కమాండ్ కంట్రోల్ సిస్టమ్స్, సైబర్ క్రైమ్ దర్యాప్తులు, ట్రాఫిక్ నిర్వహణ, కమ్యూనిటీ పోలీసింగ్, పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యాల ద్వారా దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలిచాయన్నారు. సైబరాబాద్ పోలీసుల ప్రొఫెషనల్ నైపుణ్యాలకు జాతీయ స్థాయి పురస్కారాలు లభించాయన్నారు. సైబరాబాద్ ప్రాంతం దేశ జీడీపీకి గణనీయంగా తోడ్పడుతున్నదని, ఐటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, ఫార్మా, బయోటెక్నాలజీ, ఎంఎస్ఎంఈలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, రియల్ ఎస్టేట్ రంగాల వృద్ధికి పోలీసులు కల్పించే భద్రతే పునాది అని సీపీ స్పష్టం చేశారు. ఔటర్ రింగ్ రోడ్ నుంచి ఎయిర్‌పోర్ట్ వరకు భద్రతా వ్యవస్థ బలోపేతం అయ్యిందని, 23 ఏళ్ల ప్రగతి ప్రతిబింబించే ప్రత్యేక వీడియోను ఆవిష్కరించినున్నట్లు తెలిపారు. అలాగే,




సైబరాబాద్ ఇప్పటివరకు కమిషనరేట్‌లో సేవలందించిన మాజీ పోలీస్ కమిషనర్లను సన్మానించనున్నట్లు తెలిపారు. సైబర్ నేరాలు, పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు ప్రధాన సవాళ్లుగా ఉన్నాయని సీపీ తెలిపారు. యుద్ధాల కంటే రోడ్డు ప్రమాదాల్లోనే ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా భద్రతా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి ఉపాధి, వ్యాపారం, పనుల కోసం వచ్చిన లక్షలాది మంది వలస కార్మికుల భద్రత, సంక్షేమం పోలీసుల బాధ్యత అని చెప్పారు. వారికి ఇన్సూరెన్స్, మెడికల్ కేర్ వంటి సదుపాయాలు నిబంధనల ప్రకారం అందించాల్సిందేనని, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. సేవ, ప్రవర్తన ద్వారా ప్రజల విశ్వాసం గెలవాలని, 'కమ్యూనిటీ కనెక్ట్' కార్యక్రమాల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు పోలీసులు తోడుగా ఉన్నారన్న భరోసా కల్పించాలని అన్నారు. సైబరాబాద్ లో ప్రత్యేక నేర విభాగాలు, సైబర్ ఎన్ ఫోర్స్ మెంట్ యూనిట్లు, ప్రజలతో భాగస్వామ్య కార్యక్రమాల ద్వారా భద్రతను మరింతగా బలోపేతం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సీపీ ఆఫీసు ప్రాంగణంలో సీపీ మొక్క నాటారు. అనంతరం ధీర, వీర, ధృవ, భీమ, రాఖీ, తేజ, మౌని, లైకా పోలీసు జాగిలాల గౌరవ వందనం సమర్పించాయి. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సీపీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పోలీసు సిబ్బంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఫార్మేషన్ డే సందర్భంగా నార్సింగి సైకిల్ ట్రాక్ పై ప్రజలతో కలిసి పోలీసులు ప్రజలతో కలిసి సైక్లింగ్ చేశారు.

### సైబరాబాద్ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో..

సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. బాచుపల్లి పోలీస్ స్టేషన్‌లో పాఠశాల విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేయగా, రాయదుర్గం పోలీసులు మణికొండ ప్రభుత్వ పాఠశాలలోని 500 మంది విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు. జీడిమెట్ల, మేడ్చల్ పరిధిలో పోలీసులు ఆసుపత్రులు, ఆశ్రమాలను సందర్శించి రోగులకు, మానసిక వికలాంగులకు పండ్లు పంపిణీ చేశారు. అలాగే ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ నిబంధనలపై పలు అవగాహన కార్యక్రమాలు చేశారు. పోలీసింగ్‌తో పాటు సామాజిక బాధ్యతను చాటుతూ మియాపూర్ మరియు రామచంద్రాపురం ట్రాఫిక్ పోలీసులు వినూత్న కార్యక్రమాలు చేపట్టారు. రోడ్డు నిబంధనలు పాటిస్తూ హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించిన వాహనదారులకు, యూనిఫాంలో ఉన్న ఆటో డ్రైవర్లకు గులాబీ పువ్వులు, చాక్లెట్లు ఇచ్చి అభినందించారు. బాధ్యతాయుతమైన డ్రైవింగ్‌ను ప్రోత్సహించేందుకు ఈ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఇలా కమిషనరేట్ వ్యాప్తంగా రక్తదాన శిబిరాలు, మొక్కలు నాటడం మరియు కమ్యూనిటీ సర్వీస్ కార్యక్రమాలతో 24వ ఆవిర్భావ దినోత్సవం ప్రజల మధ్య ఒక పండుగలా, ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్, శేరిలింగంపల్లి డీసీపీ సి. హెచ్. శ్రీనివాస్, అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, డీసీపీ క్రైమ్స్ ముత్యం రెడ్డి, డీసీపీ స్పెషల్ బ్రాంచ్ వై.వి.ఎస్. సుధీంద్ర, సైబర్ క్రైమ్స్ డీసీపీ సాయి మనోహర్, ఎస్ఓటీ డీసీపీ శోభన్ కుమార్, ట్రాఫిక్-1 డీసీపీ రంజన్ రతన్ కుమార్, సీఏఆర్ హెడ్ క్వార్టర్ డీసీపీ సంజీవ్, ఇతర ఏడీసీపీలు, ఏసీపీలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.